సెప్టెంబర్ 2010 సంచిక 3 సంపుటి 5


శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY

For Private Circulation Only

# మాస్టర్ గారి 84వ జన్మదిన వేడుకలు

## 23 నుండి 26, జూలై 2010 వరకు లక్నో



Master addressing abhyasis at Lucknow, July 2010

లక్నో ఆశ్రమం అరవై ఎకరాలకు పైగా ఉన్న విస్తీర్ణంతో, ప్రక్కనే అభ్యాసీలకు గృహ సముదాయ ప్రణాళికతో భారతదేశంలోని అతి పెద్దదయిన ఆశ్రమాలలో ఒకటి. ప్రతీ సంవత్సరం, ఈ భాగంలో కురిసే భారీ వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రాంగణంలో ఈసారి ఎన్నో పనులు ముందుగానే ప్రారంభమయ్యాయి. డ్రైనేజ్ విధానంతో వేసిన కాంక్రీట్ రోడ్లు అభ్యాసీలు సౌకర్యవంతంగా అన్ని చోట్లకు తిరగడానికి వీలుగా ఉన్నాయి. వర్షానికి తట్టుకునే పెద్దదైన గుడారాలు ధ్యాన మందిరానికి, డైనింగ్, క్యాంటీన్లు మిగతా స్టాల్స్‌కు వేశారు.

మాస్టర్ జూలై 21వ మధ్యాహ్నం రాగానే అక్కడ ఉన్న 15000 మంది అభ్యాసీలువారికి స్వాగతం పలికారు. మాస్టర్ ఆ సాయంకాలం కొత్తగా నిర్మించిన ధ్యాన మందిరాన్ని బాబూజీ మహరాజ్‌కు అంకితం చేశారు. ధ్యానమందిరం 15000 చదరపు అడుగుల వైశాల్యంతో 3000 మంది కూర్చునే వీలుగల సామర్థ్యం కలది.







'ప్రేమ, కృతజ్ఞత' అనే భావన ఆధారంగా జూలై 23న భారతదేశం మరియు విదేశాలనుండి వచ్చిన 40,000 మందికి పైగా అభ్యాసీలతో ఈ ఉత్సవం ప్రారంభమైంది. ఈ ఉత్సవాల మరో ప్రముఖమైన విషయం, మాస్టర్ చేతుల మీదుగా 24 వివాహాలు జరగటం. వారు ఆలోచింపజేసే మూడు ప్రసంగాలిచ్చి మనందరినీ ఆశీర్వదించారు. మాస్టర్ 24వ తేదీన 'సహజ మార్గం – అనంతం వైపు' అని మాట్లాడుతూ ఇలా అన్నారు:

- సహజ మార్గంలో 46 సంవత్సరాల తరువాత కూడా నేను అంతంలేని ప్రయాణంలోనే ఇంకా ఉన్నాను. మనం అనంతం దిశగా కొనసాగుతుండాలి. మనం అనంతంపై ఆధిపత్యాన్ని సంపాదించి దాన్ని మన గుప్పెట్లో ఉంచు కోవాలి
- మనం మాస్టరే అన్నీ చేస్తారని అనుకుంటాం, కాని మన సహకారం వంద శాతం ఉండాలి. అప్పుడే వారి సహాయం వెయ్యి శాతం ఉంటుంది.
- సాధన చేసుకోవడమే పరమావధి కాదు. కానీ సాధన ద్వారా, మనం ఆధారపడటం అనేది మాస్టరుపైకి మారాలి.

జూలై 25న, గురు పూర్ణిమ నాడు మాస్టర్ ఉదయం యిచ్చిన ప్రసంగంలో ఇలా అన్నారు:

- గురువుతో ఈ రోజున కూడి ఉన్న వారు త్వరితంగా పురోగతి చెందు తారు.
- మనం చెయ్యాల్సిన పనుల పట్ల, మన పురోగతి పట్ల మనకుండవలసిన బాధ్యతను మనం గుర్తించవలసిన అవసరం ఉంది.

మాస్టర్ మాట్లాడుతూ ఉన్నప్పుడు, తరువాత కూడ శ్వాసవల్ల ఇబ్బంది పడ్డారు. సాయంకాలం కూడా అదే పరిస్థితిలో ఉన్నారు. కొందరు అభ్యాసీలతో మాట్లాడుతూ 'నేను అస్వస్థతగా ఉన్నానో లేదో నాకు తెలియదు కాని నా ఒంట్లో మాత్రం అస్సలు బాగోలేదు' అని అన్నారు.

జూలై 26, ఉదయం మాస్టర్ ముగింపు సందేశాన్ని యిస్తూ, చెప్పిన అంశాలు:

- బాబూజీ మహరాజ్ తరచూ చెప్పినట్లుగా, ఒక్క విషయానికి ముగింపు ఉండదు – అదే ఆధ్యాత్మిక జీవితం, ఎందుకంటే దివ్యత్వంలో ఆత్మ ఒక భాగం లేదా ఒక అంశ కాబట్టి ఇది కూడా మృతి లేనిది, శాశ్వతమైనది.
- బాబూజీ మహరాజ్ మమత (తల్లి ప్రేమ)ను, మానవ జీవితంలో స్వచ్ఛమైన దని చెప్పారు. అందుకే గురువును తల్లిగా భావించమన్నారు.
- మనం దేనిని ఆశించకుండా, ప్రతిఫలాన్ని కోరకుండా చేసే సేవే స్వచ్ఛమైన సేవ అవుతుంది.
- సేవే వారి హృదయాన్ని చేరుకునే సులభమైన మార్గం. మాస్టరుకు కూడా





మన సహాయం అవసరం లేదు. కాని సహజంగా గనుక పిల్ల, తాను కూడా తల్లితో సమానంగా గనుక సహాయం చేస్తే, చివరికి ఒకరోజు తల్లితో సమానమైపోతుంది కూడా.

ఉదయం, సాయంత్రం సోదరి అపర్ణా ఘోష్, రంజనా మెహ్రా, మీనా మిశ్రా మరియు సో. గురుప్రీత్‌లచే భజనల ఆలాపన జరిగింది. అదనంగా, సోదరి సౌమ్యచే భరతనాట్య ప్రదర్శనం, బరోడా సెంటర్ అభ్యాసీలు సమర్పించిన సంత్ కబీర్ జీవితంపై ఒక నాటిక, రష్యానుండి వచ్చిన అభ్యాసీలు ప్రదర్శించిన ఒక సంగీత కార్యక్రమం జరిగాయి.

ఈ ఉత్సవంలో మిషన్ యొక్క అనేక విభాగాలకు SMRTI, CREST, VBSE, SHPT, ECHOES, web site & IT Teams కు సంబంధించిన వారందరూ కలుసుకుని చేయవలసిన పనులకు ప్రణాళికలు వేసుకోవడానికి అవకాశం కుదిరింది. మిషన్ యొక్క వర్కింగ్ కమిటీ మీటింగ్ తరువాత మాస్టర్ అప్పుడే విడుదల చేసిన 'విస్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వరల్డ్–ఎ థర్డ్ రెవిలేషన్' గురించి మాట్లాడుతూ 'ఇక్కడ జరుగుతున్నదంతా వాళ్ళకు తెలుస్తూనే ఉంది. ఇది ఒక చేపల కొలను లాంటిది. మనమంతా లోపల ఉన్నాం. మనలను బయటనుండి చూస్తున్నారు.' తన ఆరోగ్యాన్ని, పని వత్తిడిని గురించి మాట్లాడుతూ, బాబూజీ మహరాజ్ అవసరమైనప్పుడు బ్రిటీష్ కౌన్సిలేట్‌లో ఎన్నో అంతస్తులను ఎక్కగలిగేవారు. 'నేను బలహీనంగా ఉండవచ్చును, నాకు చదువు రాకపోవచ్చును, కానీ పరిస్థితులకనుగుణంగా అవసరమైతే నేనేమైనా చేయగలను!" అనేవారు బాబూజీ. దీనికి మాస్టరు జోడిస్తూ ఇలా అన్నారు, "నా గురుదేవులు చేసిన దానిలో కనీసం ఒక వెయ్యో వంతో, లేదా వందో వంతైనా చేయడానికి నేను ప్రయత్నించాలి కదా?"

మాస్టర్ ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన అభ్యాసీలను, కార్యనిర్వాహకులను కలుసుకోవడానికి సమయాన్ని కేటాయించగలిగారు. మిషన్ కార్యకలాపాలలో వారికి తగిన మార్గాన్ని చూపారు. అంతేగాక వ్యక్తిగతంగా అభ్యాసీలను (వారి పిల్లలను) సాదరంగా కలుస్తూ వారి వ్యక్తిగత సమస్యలకు, వారి ప్రశ్నలకు సమాధానాలను కూడా యిచ్చారు.

ఎప్పటిలాగానే, ఉత్సవాల సందర్భంలో పిల్లల సెంటర్ కార్యకలాపాలకు, ఆహ్లాదానికి మూలమై ఉంది, సుమారు 4200 మంది పిల్లలను మ్యాజిక్, పప్పెట్ షోస్, గేమ్స్, ఆర్ట్స్ మరియు హస్తకళలతో వారిని వినోదపరచగలిగారు.

సక్రమంగా పద్ధతిగా నిర్వహించిన ఉత్సవం ప్రసాదించిన చెరగని జ్ఞాపకంగా ఉండిపోయేది, ఏమిటి అనంటే – అవిశ్రాంతంగా పనిచేస్తూ, తన సంతతిని సమిష్టిగానూ, వ్యక్తిగతంగానూ చూసుకుంటూ తన ఆరోగ్యాన్ని గాని తన సౌఖ్యంగాని పట్టించుకోకుండా ఎప్పటికీ చూసుకునే తల్లిలా, మాస్టర్ మనలను చూసుకున్న విధానం.


Dining Hall


Meditation Hall


Children's Centre



## మాస్టర్ పర్యటనలు

### చెన్నై

మాస్టర్ తన సమయంలో అధికశాతం విశ్రాంతి తీసుకుంటూ, ఆశ్రమం నుండి ఇంటికి, ఇంటినుండి ఆశ్రమానికి తిరుగుతూ గడిపారు. గాయత్రిలో వారు ఉదయం, సాయంత్రం, వచ్చేవారిని కలుసుకుంటూ తరచూ సత్సంగములను నిర్వహించారు. ఆయన మెరీనా బీచ్‌కు వెళ్ళి అక్కడ కొంత సమయాన్ని గడుపుతూ అభ్యాసీలతో మాట్లాడుతూ వారి ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చారు. అభ్యాసీ పాత్ర, జీవితంలో ఆశించేవి, వీటి గూర్చి అడిగినపుడు వారు సూటిగా "ఏమీ ఆశించకుండా చేయవలసినది చెయ్యండి, అదే కర్మయోగ సారాంశం" అని అన్నారు. గంట సమయం ఛలోక్తులు వేస్తూ, ప్రశ్నలకు సమాధానాలనిస్తూ, ఐస్‌క్రీం తిన్న తరువాత మాస్టర్ బయలుదేరుతుండగా, తాము మరింత సమయాన్ని మాస్టర్‌తో గడిపితే బాగుండునని, కాలం ఆగిపోతే బాగుండునని, అభ్యాసీలు కోరుకుంటూ చూస్తుండగా మాస్టర్ అక్కడనుండి వెళ్ళారు. స్కూల్‌కు కొన్ని పర్యాయాలు వెళ్ళిన తరువాత జూలై 8న వారు కోల్‌కతాకు బయలుదేరారు.

### సిలిగురి, పశ్చిమ బెంగాల్

జూలై 9, 11 తేదీలలో మాస్టర్ సిలిగురికి విచ్చేసారు. మాస్టర్ బాగ్డోగ్రా రాగానే నేపాల్, ఇతర ఇరుగు పొరుగు సెంటర్ల నుండి అభ్యాసీలు ఆయనకు స్వాగతం పలికారు.





శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్



రిపబ్లిక్ ఆఫ్ నేపాల్‌లో మిషన్ ఈ మధ్యకాలంలో రిజిష్టర్ అయ్యింది. మాస్టర్ అక్కడ మిషన్ కార్యనిర్వాహకులను ఉద్దేశిస్తూ ఇలా వ్రాసారు. "నేపాల్ ప్రజలకు నిజానికి ఈ రోజెంతో గొప్ప రోజు, వారి ఎరుకలో ఇది లేకపోయినప్పటికీ కూడా. ఇప్పుడు మనం నిజమైన ఆధ్యాత్మిక సేవను అక్కడ వారికి అందించటానికి ఎంతో అంకిత భావం, ప్రేమ, నిజాయితీలతో మనం సంసిద్ధులం కావాలి. పర్యవసానంగా జూలైన 10న సిలిగురి ఆశ్రమంలో నేపల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల మొదటి సమావేశం, అలానే మెంబర్ల జనరల్ అసెంబ్లీ మీటింగ్ జరిగాయి.

జూలై 11 ఉదయం మాస్టర్ ధ్యాన మందిరాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా యిచ్చిన ప్రసంగంలో అభ్యాసీలలో బాహ్య ప్రవర్తనలో మార్పులు వస్తే తప్ప, మిగిలినవన్నీ కూడా వ్యర్థమే అవుతాయన్నారు. సహజ మార్గంలో గత 40 సంవత్సరాలనుండి చూస్తున్నాను, మనిషి మనిషిగా ప్రగతి చెందడం లేదు. అంతరంగంలో నీవేమిటో, నీ ఆధ్యాత్మిక స్థితేమిటో మాస్టర్‌కి తెలుసు. కాని నీవు అంతర్గతంగా ఎలా ఉన్నావో బాహ్యంగా, లోపలా, బయట సమతుల్యత ఉండాలి, ఆలోచనలోనూ, చర్యలోనూ తప్పక సమతుల్యత ఉండాలి. నీవను కున్నదే చెప్పాలి, చెప్పినదే చేయాలి. ఇవి సహజ మార్గ ప్రాథమిక అంశాలు. అభ్యాసీకి ఉండవలసిన ఈ ప్రాథమిక అవసరాల గూర్చి మన ప్రిసెప్టర్లు సరిగ్గా చెప్పడం లేదని నేను విచారిస్తున్నాను.

సహజ మార్గ్ స్పిరిట్యువాలిటీ ఫౌండేషన్ సిలిగురి ఆశ్రమంలో ఆహార, వసతి సదుపాయాలను ఉచితంగా సమకూరుస్తుందని మాస్టర్ ప్రకటించారు. తూర్పు, ఈశాన్య రాష్ట్రాల అభ్యాసీలు దీనిని ఒక రిట్రీట్‌గా ఉపయోగించుకోవాలని, ఇక్కడ కనీసం మూడు-నాలుగు ప్రాంతీయ సమావేశాలు జరగాలని వారు తన ఆకాంక్షను వ్యక్తపరచారు.

మాస్టర్ 11 సాయంకాలం కోల్‌కతాకు బయలుదేరారు. ఆశ్రమంలో బస చేసే ముందుగా సో. అజయ్ భట్టర్ ఇంట రెండు రోజులు గడిపారు. జూలై 14-19 తేదీలలో రష్యా ఇంకా ఇతర CSI దేశాలనుండి వచ్చిన అభ్యాసీలకు ఒక సెమినార్ జరిగింది. ప్రతిదినం ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకూ సత్సంగములు, వ్యక్తిగత సిట్టింగ్లు. వివిధ అంశాలపై చర్చలు జరిగేవి. మాస్టర్ సాయంకాలాలు కాటేజ్ లాన్స్‌లో అభ్యాసీలతో గడిపేవారు. వారు ప్రశ్నలకు సమాధానాలను ఇస్తూ, సందేహాలను నివృత్తి చేస్తూ, నిగూఢమైన అర్థాలను తెలిపే ఎన్నో జీవన వృత్తాంతాలను తెలిపేవారు.

"మార్పుకు సంసిద్ధత", "సహజ మార్గ సాధన", "ఆలోచనా శక్తి" వంటి అంశాలపై అభ్యాసీలు ప్రసంగాలు చేసారు. ఈ ప్రసంగాలు సాధనలోని సూక్ష్మాంశాలమీద, మన దైనందిన జీవనంలో సాధన యొక్క ప్రభావం వంటి అంశాలను స్పష్టీకరించాయి.

ఇక్కడకి వచ్చిన అభ్యాసీలు సహకారం, సహనాలకు ఉదాహరణలుగా నిలిచారు. కోల్‌కతాలోని వేడిమి వాతావరణములు, పర్యవసానంగా వచ్చే ఆరోగ్య పరిస్థితులు వారిని ఇబ్బంది పెట్టినా, ఈ ఇబ్బందులేవీ కూడా మాస్టర్ సన్నిధిలో తాము గడపాలని వచ్చిన తమ ప్రయోజనానికి అడ్డు రాకూడదని నిర్ణయించుకున్నారు.

## జైపూర్

లక్నోలో ఉత్సవం తరువాత ఢిల్లీలో కొంచెం సేపు ఆగి, ఆ తరువాత జైపూరు రోడ్డు మార్గంలో జూలై 29న గుడ్గావ్ మీదుగా జైపూర్ చేరుకున్నారు. సుమారు



300 మంది అభ్యాసీలు మాస్టరుకు స్వాగతం పలికారు. వచ్చిన వెంటనే క్రొత్తగా నిర్మించిన మాస్టర్ కాటేజీని ప్రారంభించారు. కాటేజీ పరిశీలిస్తూ నిర్మాణ వివరాలను తెలుసుకున్నారు. తాను రోడ్డు ప్రయాణం చేస్తే తాజాగా ఉంటాననీ, అదే విమానంలో ఒక్క గంట ప్రయాణం చేసినా తీవ్రమైన అలసటకు గురవుతానని మాస్టర్ చెప్పారు. అక్కడున్న ఉయ్యాలలో కూర్చొని చుట్టూ ఉన్న అభ్యాసీలతో మాట్లాడారు.

సాయంకాలం బయటకు వచ్చి కాటేజి లాన్‌లో కూర్చొని అభ్యాసీలతో సంభాషించారు. తాను అన్ని పరిస్థితుల్లోనూ ఆనందంగా ఉంటానని చెప్పారు. అన్ని పరిస్థితుల్లోనూ మనిషి సంతోషంగా ఉండాలి.

30వ తేదీన మాస్టర్ క్రొత్త ధ్యానమందిరాన్ని తన మాస్టర్ అయిన బాబూజీ






Jaipur meditation hall


Jaipur: cottage lawns

మహరాజ్‌కు అంకితం చేశారు. ఆయన ఉదయం 9 గంటలకు నిర్వహించిన సత్సంగంలో, రాజస్థాన్ నుండి, చుట్టుప్రక్కల కేంద్రాలనుండి, విదేశాలనుండి సుమారు 15000 అభ్యాసీలు పాల్గొన్నారు. సత్సంగ్ తరువాత మాస్టర్ ఆశ్రమం చుట్టూ గోల్ఫ్ కార్ట్‌లో తిరిగారు. అక్కడి గ్రామ సర్పంచ్ తమ సాంప్రదాయంలో మాస్టర్‌కు స్వాగతం పలికారు, మాస్టర్ వారందరికీ ప్రసాదం యిచ్చి ఆశీర్వదించారు.

సాయంకాలం మాస్టర్ లాన్‌లో ఒక గంట కూర్చొని, చాలామంది అభ్యాసీలతో మాట్లాడారు, పద్యాలు విన్నారు, పిల్లలు పాడే పాటలను విన్నారు, ఎన్నో ప్రశ్నలకు, సమస్యలకు సమాధానాలిచ్చారు.

31 ఉదయం ఆయన సత్సంగ్ నిర్వహించారు. విదేశీ అభ్యాసీలు సుమారు 200 మంది ఉండటం వల్ల, సాయంకాలం వారందరినీ పిలిచి సిట్టింగ్ యిచ్చారు.

ఆగస్టు 1న మాస్టర్ ఉదయం సత్సంగ్ నిర్వహించారు, ఆ తరువాత సోదరి రంజనా పాడిన భజనలను విన్నారు, ఆ తరువాత సభనుద్దేశించి ప్రసంగించారు. ఆశ్రమం చుట్టూ తిరగటానికి, ఆ ప్రక్కనే ఉన్న "మాస్టర్స్ క్రియేషన్" అనే కాలనీని సందర్శించటానికి సమయం ఇవ్వగలిగారు. ఆశ్రమం విస్తీర్ణం 10 ఎకరాలు, కాలనీ విస్తీర్ణం 20 ఎకరాలుగా ఉంది.

మాస్టర్ క్రొత్త అభ్యాసీలను కలవడం రోజంతా కొనసాగిస్తూనే ఉన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు తన ముంబై విమాన ప్రయాణానికి బయల్దేరారు. ఆయన ఇక్కడ ఉన్న సమయంలోనే తన ఆఫీసు పనిని చేస్తూనే ఉన్నారు - ఈ-మెయిల్స్‌కు సమాధానాలివ్వడం, కార్యనిర్వహణకు పనులను చక్కబెట్టడం. కొంత మంది క్రొత్తగా ప్రిఫెక్టులను కూడా తయారుచేసారు.

## ముంబై

మాస్టర్ ఆగస్టు 1న ముంబై సందర్శించటం ముంబైలోని అభ్యాసీలకు ఒక చక్కని ఆశ్చర్యాన్ని కలిగించింది. చాలామంది అప్పుడే లక్నో నుండి వచ్చారు, అయినా సన్నాహాలు చురుకుగా చేసి, ఎంత కుంభవృష్టి ఉన్నా మాస్టరును స్వాగతించటానికి తయారై ఉన్నారు. ముంబై నుండి, దగ్గరలో ఉన్న ఇతర కేంద్రాల నుండి సుమారు 1500 మంది అభ్యాసీలు ముంబైలోని పన్వేల్ ఆశ్రమంలో సమావేశమయ్యారు.

మాస్టర్ జైపూర్ నుండి రాత్రి 7.20 గంటలకు ముంబైలో దిగి తిన్నగా ఆశ్రమానికి వెళ్ళారు. అక్కడ ఒక ఉత్సాహవంతమైన యువ గ్రూపు వారి స్వాగతం కోసమే వ్రాసిన పాటను పాడి మాస్టరుకు ప్రేమతో స్వాగతం పలికారు. ఆయన అందరిలో చాలా సంతోషంగా, ఆహ్లాదంగా ఉన్నారు. ఆయన తన విశ్రాంతిని మరచిపోయి, ముందు తన అభ్యాసీలను కలవాలన్నారు. డైనింగ్ హాలుకు వచ్చి, ఎంతో మంది తపించే హృదయాలతో ఉన్నవారికి తమ ప్రియతముణ్ణి దర్శించుకునే భాగ్యం కల్పించారు.


Panvel Ashram

మరునాడు ఉదయం ధ్యానమందిరానికి ఆనుకుని ఉన్న డాబాపై కూర్చొని అందరినీ ఆశ్చర్యపరచారు. అక్కడ చల్లని గాలిలో కొంతసేపు కూర్చొని, తిన్నగా ధ్యానమందిరానికి వెళ్ళి ఒక గంటసేపు సత్సంగ్ నిర్వహించారు. రోజంతా అభ్యాసీలను కలవడం, తన పని చేసుకోవడంతో గడిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు మాస్టరును అందరితో డైనింగ్ హాల్లో టీ-పార్టీకి ఆహ్వానించారు. మాస్టర్ అందరితో కూర్చొని కాఫీతో పాటు స్నాక్స్ తీసుకుని సంతోషంగా గడిపారు. ఆ తరువాత మాస్టర్ 5.30గంటలకు సత్సంగ్ నిర్వహించారు.

3వ తేదీన ఉదయం 7.30 గంటలకు సత్సంగ్ నిర్వహించి ఒక వివాహాన్ని జరిపించారు. ఆ తరువాత ఒక మహత్తరమైన, ఆలోచింపజేసే ప్రసంగం ఒకటి చేసారు. దానిలో నిరాడంబరత గురించి, సంతుష్టులుగా జీవించడం గురించి చెప్పారు. మాస్టర్ ఆ తరువాత తన వ్యక్తిగత పనిమీద వెళ్ళి ఆ తరువాత ఆగష్టు 5న చెన్నైకి బయల్దేరారు.

## చెన్నై

మాస్టర్ లక్నోలో తన జన్మదిన వేడుకల అనంతరం ఆగస్టు 5న చెన్నై వచ్చారు. వారు 8వ తేదీ ఆదివారం సత్సంగ్ నిర్వహించారు. అభ్యాసీల ముఖాల్లో ఆనందోత్సాహాలు స్పష్టంగా కనిపించాయి. 9న వారు గాయత్రికి వెళ్ళారు. అభ్యాసీ బాధ్యతలు, విభిన్న సంస్కృతులు వంటి వివిధ అంశాలను చర్చిస్తూ సాయంకాలాలు గడిపేవారు.

14న **LMOIS హాస్టలుకు** వెళ్ళి విద్యార్థులతో రాత్రి భోజనం చేసారు. మాస్టర్ ఉత్సాహంతో ముఖ్యంగా తన సమయాన్ని ఉదారతతో వెచ్చించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలనిచ్చే విధంగా తాను అందుబాటులో ఉంటూ, ఒక ప్రసంగాన్ని ఇచ్చి, అప్పుడే ఇంటర్ స్కూల్ పోటీలలో గెలుపొంది వచ్చిన విద్యార్థి బృందం ఆలపించిన ఒక పాటను విన్నారు. సంగీతం ప్రాముఖ్యతను గూర్చి మాట్లాడుతూ, అది ఆత్మకు పోషణనిస్తుందని చెప్పారు. ఇకపై స్కూల్లో సంగీతమూ, పాటలు అధికంగా వినబడాలనీ ఆయన ఆశను వ్యక్తం చేసారు. మాస్టర్‌తో ఈ సమయాన్ని పంచుకున్నందుకు ప్రతీ ఒక్కరిలో ధన్యులైన భావన కలిగింది.

మనపాకం ఆశ్రమంలో ఆగస్టు 16-20 తేదీలలో జరిగిన నార్త్ అమెరికా సెమినారుకు నార్త్ అమెరికా నుండి దాదాపు 200 పిల్లలు, 800 మంది అభ్యాసీలు వచ్చారు. మాస్టర్ సాన్నిధ్యంలో సత్సంగాలు, వారి ప్రసంగాలు ఈ సెమినార్‌కు ప్రాథమిక ప్రాముఖ్యతని సంతరించుకున్నాయి. సో. కన్నన్, సో. పి. ఆర్. క్రిష్ణ ఇచ్చిన ప్రసంగాలు, SRCM USA, SRCM CANADA ఏన్యువల్


With LMOIS hostel students

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

జనరల్ బాడీ మీటింగ్, కొత్త అభ్యాసీలతో, ప్రిసెప్టర్లతో, వర్కింగ్ గ్రూపులతో మాస్టర్‌గారు కలవడం, ఒమేగా స్కూలుకు తరచూ వెళ్ళడం, ప్రశ్నోత్తరాల సమావేశం, ఉత్తర అమెరికా అభ్యాసీలు, పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సెమినార్‌లో ఇతర ముఖ్యాంశాలు.

కథల్లో చెప్పినట్లుగా, మొదటి సిట్టింగ్ నుండే కూడా ఒక విధమైన వాతావరణం ఆవరించినట్లు, ఇంటిని గురించిన వ్యర్థమైన ఆలోచనలు, చింతలు అన్నీ విడిపోతున్నట్లు అనుభూతి అందరికీ కలిగింది. USA జనరల్ బాడీ మీటింగ్‌లో మాస్టర్ ప్రసంగిస్తూ, మనకు ఇప్పుడు అందుబాటులో ఉన్న అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రోగు చేసుకుంటూ గడపటం కాదని వివరిస్తూ, ఉడుతలు ఏ విధంగా బ్రతికున్నన్నాళ్ళూ పప్పులు ప్రోగుచేసుకుంటూ ఎక్కడో యేదో కన్నంలో దాచుకుని, వాటిని వినియోగించుకోకుండానే చలికాలంలో మంచులో తినకుండా ప్రోగుచేసుకున్నవాటి మీదే యే విధంగా ప్రాణాలు విడుస్తాయో చెప్పారు.


సెమినార్ అంతటా కూడా ప్రతీ ఒక్కరూ ఆ అఖండజ్యోతికి దగ్గరగా వెళ్ళి వారి సాన్నిధ్యాన్ని అనుభవించే వీలును కల్పిస్తూ మాస్టర్ కాటేజ్ గేట్లను వివిధ సమయాల్లో చక్కగా తెరచి ఉంచేవారు. ఈ చర్య, ఒక ప్రక్క వారి ఉదారతను చాటుతూ, మరో ప్రక్క ఆదేశిస్తున్నట్లుగా మన లక్ష్యాన్ని యే విధంగా సాక్షాత్కరించుకోవాలో సూచననిస్తున్నట్లుగా ఉంది. సోదరీ సోదరులారా, మీ దేశాల్లో రావలసిన మార్పు మీతోనే ప్రారంభమై, మీతోనే అంతమవుతుంది – మీ హృదయాలని ఎప్పటికీ తెరచే ఉంచండి, ఎప్పుడూ మూసేయకండి. వారి కృపతోనూ, ప్రేమ తోనూ పూర్తిగా నిండిన హృదయాలతో ఉన్న అభ్యాసీలు, వారి సాన్నిధ్యంలో మరింత సమయాన్ని గడపాలనే తపనతో ఉన్న స్థితిలో శుక్రవారం ఆగష్టు 20న ఈ సెమినార్ ముగిసింది.



## క్రొత్త ప్రచురణలు

జన్మదిన వేడుకల సందర్భంగా లక్నోలో క్రొత్త ప్రచురణలను ఎన్నింటినో విడుదల చేసారు.


జర్మనీకు చెందిన సోదరి బ్రిగెట్టి స్మిత్ పిల్లలకు తల్లిదండ్రుల కొరకు వ్రాసిన, చిత్రీకరించిన ఒక పుస్తకంలో దశనియమాలను తేలికైన పదాల్లో తెలియచేసారు. దీనిని వాస్తవానికి ఒక కళాకృతి అని చెప్పవచ్చును.









"ఆయన, హుక్కా మరియు నేను" శ్రేణిలో రెండవదయిన "హబుల్ బబుల్" అనువాదాలు ఒకేసారి ఆరు భారతీయ భాషలలో మరాఠీ, గుజరాతీ, కన్నడ, తమిళ, తెలుగు, మలయాళం భాషలలో విడుదల చేశారు.




వాటీజ్ సహజ్ మార్గ్
స్పానిష్




ఇన్ హిజ్ ఫుట్ స్టెప్స్–
వాల్యూం 1




ప్రిఫెక్ట్ డైరెక్టరి




కాల్ ఆఫ్ స్పిరిట్యువాలిటీ
వాల్యూం 1–2




రోల్ ఆఫ్ ది మాస్టర్ ఇన్‌హ్యూమన్ ఇవల్యూషన్
అస్సామీస్




గురు అండ్ ది గోల్
హిందీ



హార్ట్ స్పీక్ 2005
హిందీ




రియాలిటీ ఎట్ డాన్
నేపాలి



లీవ్స్ ఫ్రం ది ట్రీ ఆఫ్ లైఫ్
ఇంగ్లీష్



ప్రిసెప్టర్స్ జర్నల్



యూత్ డైరీ

## గతంలోకి

**లాలాజీ మహరాజ్ జన్మశతాబ్ది ఉత్సవాలు, 1973, చెన్నై**





మాస్టారు ఈ సందర్భాన్ని "వారి అడుగుజాడల్లో – రెండవ సంపుటి", అనే గ్రంథంగా ప్రచురింపబడిన తన డైరీలో చాలా అందంగా వ్రాసుకున్నారు. ఉత్సవాలు మామి ఆధ్వర్యంలో ఒక గ్రూపు పాడిన ప్రార్థనా గీతంతో ప్రారంభమయ్యింది. మదురై నుండి ప్రత్యేకంగా ఈ సందర్భం కోసమే మల్లెలతోనూ, గులాబీలతోనూ తయారుచేసిన మాలను మాస్టరు బాబూజీకి వేసారు. లాలాజీ రచనలు కలిగిన "ట్రూత్ ఎటర్నల్" అనే ఆంగ్ల పుస్తకాన్ని ప్రత్యేకంగా విడుదల చేసారు. విడుదల అవగానే 500 పుస్తకాలూ ప్రతి పది రూపాయల చొప్పున, వెంటనే అన్నీ అమ్ముడైపోయాయి.

బాబూజీ తన సందేశాన్ని ప్రత్యేక శతాబ్ది సావనీరులో ప్రచురించిన సందేశాన్ని ఏ విధంగా ఆరోజున చదివారో తన డైరీలో ఇలా వ్రాసుకున్నారు, "ఆయన తను తయారుచేసుకున్న వ్రాతప్రతినుండి సుమారు ఇరవై నిమిషాలు చదివారు. రెండు సార్లు లాలాజీకి సంబంధించిన సందర్భాల్లో ఆయన గద్గద స్వరంతో తీవ్ర మనోద్వేగానికి లోనయ్యారు. ఒకసారి అశ్రులు కారడంతో ఆయన తుడుచుకోవటానికి కొంత సేపు చదవటం కొనసాగించడం ఆపవలసి వచ్చింది. ఆయనకు తన మాస్టర్ పట్ల ఎంతటి ప్రేమ ఉన్నదో గదా! అటువంటి ప్రేమను మనం మన మాస్టరు పట్ల ఎప్పటికైనా చూపగలమా?"

బాబూజీ సందేశం మనలో కలిగించే అనుభూతులు వర్ణనాతీతమైనవి. మన హృదయలోతుల్లో ఆసీనమైనట్లనిపించి, మన నిజమైన లక్ష్యాన్ని, మనకు ప్రియతమ మాస్టరుతో గల శాశ్వత అనుబంధాన్ని జ్ఞాపకం చేస్తున్నట్లుగా అనిపిస్తుంది.

ఈ ఉత్సవాలు జరిగిన తీరును, నిర్వహించిన తీరును చూసి బాబూజీ మహరాజ్ ఎంతగా సంతోషించారో గుర్తు చేసుకుంటూ, ఫిబ్రవరి 27, 1973న ఈ విధంగా వ్రాసుకున్నారు: "మాస్టర్ సాయంకాలం గాయత్రికి వచ్చారు. మేము ఏకాంతంగా ఉన్నప్పుడు నన్ను ఆలింగనం చేసుకుని ఇలా అన్నారు, 'నాకు నిన్ను చూస్తే చాలా సంతోషంగా ఉంది. నువ్వు చాలా పెద్ద పని చేసావు." మన మాస్టారి హృదయానికి ఇటువంటి ఆనందాన్ని కలిగించే విధంగా మనందరం ప్రేమతో, భక్తితో, నిబద్ధతతో ఉండాలని ఆశిద్దాం, ప్రార్థిద్దాం.

**బాబూజీ మహరాజ్ ఈ సందర్భంలో ఇచ్చిన సందేశంలోని కొన్ని అంశాలు:**

"మనం ఇటువంటి అవకాశాలను మాస్టరులోకి ప్రవేశించటానికి, కేవలం మాస్టరులోకి ప్రవేశించటానికి మాత్రమే వినియోగించాలి. అదే ఆధ్యాత్మిక వికాసానికి ఆహారంగా, బలాన్నిచ్చే ఔషధంగా పనిచేసేది. స్మరణ ఏవిధంగా ఉండాలంటే స్మరణకు సంబంధించిన ఆలోచనలు చుట్టూ ఉన్న అన్ని వస్తువుల్లోనుండి ఊరుతున్నట్లుగా ఉండాలి, సర్వత్రా! మృతులమైన మనకుండగలిగిన నిజమైన స్మరణఅదే. మన మంచి కోసమే ఆడుకునే ఆట ఇది."

"మనిషి తన జీవిత సమస్యలను తేలికగా పరిష్కరించుకోవాలంటే, మనసుకు సరైన సూచనలనివ్వాలి. ఈ స్థితి సాధన ద్వారా, మనలను మనం సరిగ్గా మలచుకోవడం ద్వారా సాధ్యపడుతుంది. తన స్థితిలో, అంటే దివ్య స్థితిలో నిలకడగా ఉండటం తేలికైన పనే. ఇది ఖచ్చితంగా వికాసాన్ని తీసుకురాగలిగే ప్రక్రియ. సత్య తత్వాన్ని సాధించాలన్న కాస్త తపన భవిష్యత్తును తయారుచెయ్యడం ప్రారంభిస్తుంది."

## అఖిల భారత వ్యాస రచన కార్యక్రమం-2010

ఈ కార్యక్రమాన్ని భారత–భూటాన్ దేశాల్లోని ఐక్యరాజ్య సమితి సమాచార కేంద్ర తోడ్పాటుతో, ఐక్యరాజ్య సమితి యొక్క యువకుల అంతర్జాతీయ సంవత్సరం (ఆగష్టు 2010 నుండి 2011 వరకు) నేపథ్యంలో శ్రీ రామ చంద్ర మిషన్, నిర్వహిస్తోంది. విద్యార్థులు ఈ క్రింది భాషల్లో ఈ వ్యాసాలను వ్రాయవచ్చు: ఇంగ్లీషు, హిందీ, కన్నడం, మలయాళం, మరాఠీ, తమిళం మరియు తెలుగు. ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి కావలసిన వివరాలను మీ సంస్థ పెద్దలను సంప్రదించండి లేదా మాకు ఈ–మెయిల్ చెయ్యండి

**essay2010@sahajmarg.org**.

దీనికి సంబంధించిన వివిధ భాషల్లో (ఇంగ్లీషు, హిందీ, కన్నడం, మలయాళం, మరాఠీ, తమిళం మరియు తెలుగు) ఉన్న కరపత్రాలను మన మిషన్ వెబ్‌సైట్ నుండి డౌన్ లోడ్ కూడా చేసుకోవచ్చు.

**"సౌశీల్యం జీవితాన్ని సంరక్షిస్తుంది"** (6వ తరగతి నుండి 9వ తరగతి వరకు)

**"స్వేచ్ఛ అంటే విచ్చలవిడితనానికి అనుమతి కాదు స్వీయ వికాసానికి యేది సరైనదో దానినే ఎంపిక చేసుకోగలిగే వివేకమే స్వేచ్ఛ"**

(10వ తరగతి నుండి 12వ తరగతి వరకు)

**"అత్యాశ నుండి ఆశయం వైపుకు, ఆర్జన నుండి ఆదర్శవంతం వైపుకు"**

(అండర్ గ్రాడ్యుయేట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు)

### క్రొత్త నియామకాలు

పూజ్య గురుదేవులు ఈ క్రింది నియామకాలు ఆగష్టు 24, 2010న చేశారు:

**సో.పి.సి. జోహర్**
మేనేజర్ సిలిగురి ఆశ్రమం

**సో.ఎస్.ఎస్. ముర్గోడ్**
మేనేజర్, క్రెస్ట్, బెంగుళూరు

### ఉత్తర-ప్రత్యుత్తరాల మార్గదర్శకాలు

అభ్యాసీలందరూ మాస్టరుతో ఉత్తర–ప్రత్యుత్తరాలు వ్రాయటంలో అవసరమైన మార్గదర్శకాలను ఈ దిగువనిచ్చిన లింకుద్వారా గమనించాలని అభ్యర్థించడమైనది:

http://www.sahajmarg.org/resources/correspondence-guidelines

### అనువాదం చెయ్యగలిగిన వాళ్ళు కావాలి

ఎఖోస్ వార్తాపత్రికను ఇంగ్లీషు నుండి హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం భాషల్లోకి అనువాదం చెయ్యగలిగే వాలంటీర్లు ఎఖోస్ ఇండియా టీమ్‌కు కావాలి. మీరు అనువాదం చేసి కంటెంటును టైపు చెయ్యగలిగి ఉండాలి.

దయచేసి మీ నేపథ్యం, మీరు లభ్యంగా ఉండే సమయం, కంప్యూటర్ కుశలతల గురించిన వివరాలు ఈ చిరునామాకు వ్రాయగలరు:

in.newsletter@srcm.org

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్


Yelburga

# జ్ఞానాన్ని, సాధనను పెంచే కార్యక్రమాలు

## ఉత్తర కర్ణాటక

నూతన అభ్యాసీలకు ఒక క్రమబద్ధముగా అభ్యాసీ శిక్షణా కార్యక్రమాలను బసవకల్యాణ్, బీజాపూర్, గదగ్, ఎల్బుర్గ, హుబ్లి, ధార్వాడ్, బేలూర్, కల్లూర్, నవ్వగర్లలో నిర్వహించారు. సో. నిజలింగప్ప, డాక్టర్ గజేంద్ర సింగ్, సో. అజిత్ కామత్, సోదరి సుజాత నవలె, సోదరి గీత డి, సో. ప్రహ్లద్ పక్కిరకర్, సోదరి గీతా రేష్మీ, రాజూ కాషింపూర్కర్ ఈ కార్యక్రమాలను దృశ్య-శ్రవణసాధనాల సహాయంతో SMRTI వారు రూపొందించిన కన్నడ కొత్త అభ్యాసీల ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఉపయోగించి నిర్వహించారు.


Basavakalyan



Gadag

సహజ మార్గ సాధన ప్రాథమిక అంశాలు, ధ్యానం, ప్రక్షాళన, డైరీ వ్రాయుట, ప్రార్థన మరియు భండారాలు, మన మిషన్ లక్ష్యం, మన మాస్టర్ల గూర్చి సంక్షిప్త పరిచయం, అనుబంధ భాగమైన SMSF గురించి సమాచారం, దాని విధులు, SMSF, CREST, RETREAT సెంటర్ల గురించి కూడా ఈ శిక్షణా కార్యక్రమంలో పొందుపరచారు.

## ఆంధ్రప్రదేశ్

జూలై 18న కర్నూల్‌లో ATP Level 1 ను పూర్తిగా ఒక రోజు కార్యక్రమంగా నిర్వహించగా సుమారు 21 మంది అభ్యాసీలు హాజరయ్యారు. ఒక సంవత్సర కాలం నుండి సాధన ప్రారంభించిన వారిలో చాలామంది యువత ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ అమితమైన ఉత్సాహంతో అందుకున్నారు. తమ సాధనకు సంబంధితమైన ఎన్నో సందేహాలు మాస్టర్ ప్రసంగాలూ ఉన్న దృశ్య-శ్రవణసాధనాల ద్వారా తీరినవని, పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ఎంతగానో ప్రయోజనకారిగా ఉన్నదని, SMSF కార్యక్రమాలైన CREST, RETREAT సెంటర్ల మొదలైన వాటి గురించి కూడా తాము తెలుసుకోగలిగామని తమ అభిప్రాయాన్ని తెలియచేసారు.


Kurnool

అగస్టు 8న తెలుగు ATP Level 1 ను 30 మంది అభ్యాసీలకు ఎమ్మిగనూర్‌లో నిర్వహించారు. 80 మంది అభ్యాసీలతో ఎమ్మిగనూర్ సెంటర్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న కేంద్రం ఇది. గత ఒకటి-రెండు సంవత్సరాల కాలం నుండి సాధన ప్రారంభించిన వారు ఇందులో పాల్గొన్నారు. అభ్యాసీలు కార్యక్రమం అంతటా ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరిలో చాలామంది సాధనను మొదలుపెట్టిన తరువాత మొదటిసారిగా ఇటువంటి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నవారే.


Yemmigannur

## తమిళనాడు

జూన్ 25-27న తిరుప్పూర్, చెట్టిపాళయం యోగాశ్రమంలో మూడు రోజుల ఒక అభ్యాసీ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేయగా తమిళనాడులోని 19 సెంటర్ల నుండి 69 మంది అభ్యాసీలు దీనికి హాజరయ్యారు. ZIC TN South సో. విశ్వనాథరావు, స్వాగతోపన్యాసం ఇచ్చారు. సో. ధనుమూర్తి, సోదరి రమ్య రమాప్రభులు తమిళంలో ఎటిపిని సమర్పించారు. ఇందులో సహజ మార్గ ధ్యానం, క్లీనింగ్ మరియు ప్రార్థనలపై దృష్టి సారించారు. రెండవ రోజున సో. అనంత్ క్రమశిక్షణ మరియు విధేయతలపై ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయగా, మధ్యాహ్న సమయంలో సో. రవి సుబ్బయ్య నిరంతర స్మరణలపై, మూడవ రోజున సో. రాధాకృష్ణ విశ్వాసంపై, ఆదివారం సత్సంగం తదుపరి దశ నియమాలపై కార్యక్రమం సోదరి రమ్య చేపట్టారు. ఈ కార్యక్రమం సోదరులు విశ్వనాథరావు, ప్రకాష్‌లు ఇచ్చిన స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలతో ముగిసింది. పాల్గొన్నవారందరూ ఈ కార్యక్రమంతో ఎంతో లబ్ధిని పొందామని తెలిపారు.


Tiruppur

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

# హోమ్ గేదరింగ్స్, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు

## గుల్బర్గా, ఉత్తర కర్ణాటక

జూన్ 23న గుల్బర్గాలోని సోదరి రాధాబాయి కులకర్ణి ఇంట ఒక హోమ్ గేదరింగును ఏర్పాటుచేసారు. 6 మంది అభిలాషులు ఈ సమావేశానికి వచ్చారు. సోదరి మీరా కులకర్ణి సహజ మార్గంలోని వివిధ అంశాల గురించి మాట్లాడారు. సో. మనోహర్ సింగ్ ఆధ్వర్యంలో ఒక ప్రశ్నోత్తరాల సమావేశం జరిగింది. నలుగురు వెంటనే సాధన ప్రారంభించారు. ఈ సమయంలో ఆ గృహం అంతా కూడా ఆనందమయమైన వాతావరణం వ్యాపించింది.

జూలై 11న గంగావతి తాలూకాలో గుల్బర్గాలో ఒక ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. పదిమంది స్పందించారు. సో. రాజు కాషింపూర్కర్, సో. రాజులాల్, సో. నిర్జలింగప్ప, ఈ సందర్భంగా మాట్లాడారు. సో. రుద్రప్ప స్థానిక ప్రిఫెక్ట్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సాధన ప్రారంభించటానికి చాలామంది సుముఖత వ్యక్తం చేసారు.

## చిక్‌మగళూర్, దక్షిణకర్ణాటక

ఆగస్టు 15నాడు చిక్‌మగళూర్ సెంటర్ అభ్యాసీలు, మరికొందరు ఆధ్యాత్మిక అభిలాషులు ఒక అభ్యాసి ఇంట సమావేశమయ్యారు. సో. సత్యనారాయణ యిచ్చిన మూడు ఎంలపై వివరణ అభ్యాసీలను కూడా ఉత్తేజితులను చేసింది.

మాస్టర్‌గారి డి.వి.డి. నొకదానిని ప్రదర్శించిన తరువాత సహజ మార్గ పద్ధతిలోని వివిధ అంశాలపై మాట్లాడారు. సోదరి మైనా 'సహజ దీపం' పాత పత్రికలో మాస్టర్ చిక్‌మగళూర్‌లోని ఒక అభ్యాసి ఫార్మ్ హౌస్‌కు వచ్చిన సంఘటనను గురించి ఆ రచనలోని కొంత భాగాన్ని చదివి వినిపించారు. దీనితో స్ఫూర్తినొందిన సో.కె. యు.షెట్టి అభ్యాసీల పట్ల మాస్టరుకు ఉండే చింతను కొన్ని ఉదాహరణలతో వివరించారు.

కార్యక్రమం చివరిగా అభ్యాసీలను ధ్యానంలో కూర్చోమన్నారు. ప్రతీ అభ్యాసీ మిషన్‌కు యే విధంగా సహాయపడగలడో ఆలోచించలసినదిగా కోరారు. అక్కడ ఆశ్రమం నిర్మించాలని, ప్రతీనెల ఈ హోమ్ గాదరింగ్స్ నిర్వహించాలని సూచనలనిచ్చారు.

# ఫలప్రదమైన రోజు


Thrissur


Indore


Hassan

## త్రిస్సూర్, కేరళ

జూలై 15 నాడు త్రిస్సూర్, యోగాశ్రమంలో ఒక పూర్తి రోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం సత్సంగం తరువాత 'నిజాయితీ, సత్యసంధత'లపై పిల్లలు ఒక రూపకాన్ని ప్రదర్శించారు. ఒక చక్రవర్తి తన రాజ్యంలో నిజాయితీగల పౌరుడు ఎవరో కనుగొనతలచిన రూపకం. ఈ రూపకం మన నిత్యజీవితంలో ఉండవలసిన నీతి, నిజాయితీల అవసరాన్ని తెలుపుతుంది. పిల్లలు ఈ రూపకం ప్రదర్శించిన తీరు, ఉత్సాహం చూస్తే, వాళ్ళు జీర్ణించుకున్న విలువలను సూచిస్తాయి, ఆశించదగ్గ భావి సహజ మార్గ అభ్యర్థులుగా కనిపించారు.

ఆధ్యాత్మిక జీవితంలో బాధ అనేది ఏ విధంగా భాగమో తెలియచేసే మాస్టర్ యొక్క డి.వి.డి. నొకదానిని ప్రదర్శించారు. సో. టి.పి. నారాయణ్ CIC మాస్టర్ ప్రసంగాన్ని మలయాళంలో అనువాదం చేసి వినిపించారు. వ్యక్తిత్వ ప్రకటనం (Revealing the Personality) పుస్తకంలోని వివిధ ప్రసంగాలలోని భావనలను అభ్యాసీలు వ్యక్తపరచారు. మొదట 1993లో ముద్రితమైన ఈ పుస్తకం పాశ్చాత్యులకే అన్నట్లుగా అనిపించినా, ఇప్పుడు 2009లో పునః ముద్రితమైనప్పుడు ఇది ప్రపంచవ్యాప్తంగా ఈ సందేశం మన నిత్య జీవనంలో యే విధంగా విలువలను అమలు చేయాలనేది ఈ పుస్తకం వివరిస్తుంది. విలువలు-ఆధారంగా ఉండవలసిన జీవితానికి మూలాధారమైన దశ నియమాలపై వ్యాఖ్యను ఇందులో విపులంగా వివరించారు. సాయంకాలం సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది.

## దశ నియమాలపై చర్చ, ఇండోర్

ఇండోర్‌లో 27 మంది అభ్యాసీలు ఒక సముదాయంగా తయారై దశ నియమాల సాధన, వాటి చర్చను చేపట్టారు. వీరందరూ క్రమం తప్పక కలుసుకుంటూ నియమాలలో ఒక నియమం గురించి చర్చించి, ఆ తరువాత ఆ నియమాన్ని పాటించడానికి ప్రయత్నం చేసారు. తమలో అసాధారణమైన ఉత్సాహం కలగడాన్ని వారు గమనించారు. సో. అవినాష్ కర్మార్కర్, సో. రాజేశ్ రావేర్కర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హాసన్, కర్ణాటక

జూలై 11న హాసన్ సెంటర్లో ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహించవలసినదిగా సోదరులు సుబ్రమణ్యం, శ్రీనివాస్‌లను ఆహ్వానించారు. హాసన్, చిక్‌మగళూర్‌ల నుండి 60 మంది ఈ సదస్సుకు హాజరయ్యారు.

కార్యక్రమంలోని మొదట సగంలో సత్సంగం, ఆ తరువాత సో. శ్రీనివాస్, సహజ మార్గ పద్ధతి గురించి గురువు ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. రెండవ సగంలో సో. సుబ్రమణ్యం సౌశీల్యత ప్రాధాన్యత, మన జీవితంలో దశ నియమాలను పాటించవలసిన ఆవశ్యకతల గురించి మాట్లాడారు.

మధ్యాహ్నం జరిగిన సదస్సులో ఒక ప్రశ్నోత్తరాల సమావేశంలో నిత్య సాధనలో ఎదుర్కొంటున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కొందరు అభ్యాసీలు తమ అనుభవాలను అందరితో పంచుకున్న తరువాత సాయంకాలం సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్


Bangalore


Ghaziabad

## గ్రూప్ డిస్కషన్లు, మొరాదాబాద్

ఆగస్టు 15న మొరాదాబాద్ యోగాశ్రమంలో ధ్యాన మందిరంలో సత్సంగమూ, ఒక చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా 30 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సో. అమిత్ ఈ సదస్సుకు ఆధ్వర్యం వహించి, అభ్యాసీలను ఏడు భాగాలుగా విభజించారు. లక్నోలో మాస్టర్ సందేశాలు ఉత్సవం, సేవ, స్వీయవికాసం వంటి అంశాలను తీసుకున్నారు. ప్రతీ ఒక్క విభాగం వారు తమకు ఇచ్చిన అంశాన్ని, తమ చర్చా సారాంశాన్ని క్లుప్తంగా మాట్లాడారు. పాల్గొన్నవారందరూ ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉన్నదనీ సోదర భావం, గురువర్యుల పట్ల ప్రేమ, కృతజ్ఞతతో నిండి ఉన్న అనుభూతి కలిగిందని వ్యక్తపరచారు.

## బెంగుళూర్ వాలంటీర్లకు గుర్తుండిపోయే వారాంతాలు

బెంగుళూర్ సెంటర్ ధన్యమైనది, ఇక్కడ మూడు ఆశ్రమాలున్నాయి – పరంధామ్, జోనల్ ఆశ్రమం, బనశంకరి ఆశ్రమం. ప్రతీ ఆశ్రమంలో గడపటానికి అభ్యాసీలకు అవకాశాన్ని అందిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో ఉండడానికి వారాంతపు రోజులలో వాలంటరీ వర్కులో పాల్గొనేందుకు 'వీకెండ్ ఎట్ ఆశ్రమ్' కార్యక్రమాన్ని రూపొందించారు. జూన్‌లో మొదటి కార్యక్రమాన్ని జోనల్ ఆశ్రమంలో జూలై 10, 11 తేదీలలో జరిపారు.

అభ్యాసీలు మెడిటేషన్ హాల్, పరిసర ప్రాంతాల క్లీనింగ్, బ్రేక్ ఫాస్ట్, లంచ్‌లు తయారుచేయడం వంటి ఇతర పనులను చేపట్టారు. రోజులో మిగతా సమయంలో వాలంటీర్ వర్క్ చేపట్టిన అభ్యాసీకి ఉండవలసిన ప్రవర్తన, సేవలోని వివిధ అంశాలపై బోధ కలిగే సమావేశం జరిపారు. ఆదివారం సత్సంగం తరువాత బెంగుళూర్ ఆశ్రమంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి ఒక ప్రెజెంటేషన్ చూపగా అందుకు స్పందించి అధిక సంఖ్యలో అభ్యాసీలు తమ వంతు సహకారాన్ని అందచేయడానికి ముందుకు వచ్చారు.

పరంధాంలో ఆగస్టు 13 సాయంత్రం ఆరంభమయ్యింది. తరువాతి రెండు రోజులలో 30 మంది వాలంటీర్లు పనిని చేపట్టి చిల్డ్రన్స్ పార్క్ కొరకు కొంత ప్రదేశాన్ని శుభ్రపరచారు, వాటర్ ట్యాంకును, రైన్ వాటర్ ఫిల్టరేషన్ యూనిట్‌ను శుభ్రపరచి, కిచెన్ స్టోర్ రూంను, అటకను సర్ది, ధ్యానమందిరాన్ని, కాయగూరలు పెంచడానికి కొంత ప్రదేశాన్ని కూడా శుభ్రపరచారు.

మధ్యాహ్న భోజనానికి ముందు వాలంటీర్లు 'సేవ' గురించి మాస్టర్ యిచ్చిన ప్రసంగాలను చూసారు. తమ తోటి వారి పట్ల సరైన అవగాహన కోసం దగ్గరలో కల ప్రశాంతమైన సరస్సు వద్ద అందరూ కొంత సమయాన్ని గడిపారు. కొందరు అభ్యాసీలు భండారాలో మాస్టర్‌తో తమకు గల అనుభవాలను అందరితో పంచుకున్నారు. రాత్రి ఒక క్యాంప్ ఫైర్‌ను వెలిగించగా అందరి ముఖాలు కాంతులు వెదజల్లాయి. పిల్లలు పాటలు పాడుతూ ఆనందించగా అభ్యాసీల హృదయాలు సంతోషంతో ఉప్పొంగాయి.

మరునాడు ఉదయం సత్సంగం తరువాత CIC సో. ప్రభాకర్ స్ఫూర్తిని కలిగించే ప్రసంగం చేసి ఈ కార్యక్రమాన్ని ముగించారు. భిన్న భిన్న రంగాలలో పనిచేయు వాలంటీర్లు కలుసుకుని, తమ అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ కార్యక్రమం ఒక అరుదైన అవకాశాన్ని అందచేసింది తద్వారా అనేకమైన కొత్త తరహా అభిప్రాయాలు వెలుగులోకి వచ్చి వాటితో సమస్యల నెన్నింటినో పరిష్కరించగలిగే అవకాశం ఏర్పడింది.

## ఎ టైమ్ ఫర్ యూత్ - ఘజాయాబాద్

ఘజాయాబాద్ సెంటర్ వారు యువతకు రెండు రోజుల యూత్ సెమినార్ నొకదానిని జూన్ 26–27 తేదీలలో ఏర్పాటు చేశారు. యువావస్థ–వాగ్దానానికి, కృషికి తగిన తరుణం ("Youth : a time for effort and promise) సో. మహవీర్ సింగ్ రోహిల్లా, స్వాగతిస్తూ యిచ్చిన ప్రసంగం తరువాత "యువత" అంశంపై మాస్టర్ యిచ్చిన ప్రసంగాలను వారికి చూపారు. సోదరి ప్రీతీ "ప్రాధాన్యతల నెలా ఏర్పరచుకోవాలి" అనే అంశంపై ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. సోదరి అనిత భోజనానంతరం ఆసక్తికరమైన ఆటలని నిర్వహించారు. రెండవ రోజు సత్సంగం అయిన తరువాత ఆలోచనకున్న శక్తి గురించి "ది సీక్రెట్" అనే ఒక లఘు చిత్రాన్ని చూపించారు. సోదరి అనిత "సంఘం పట్ల, ప్రకృతి పట్ల యువతకున్న బాధ్యత"ను గురించి ఒక ప్రెజెంటేషన్ ఇచ్చారు. సో. జతిన్ "మనస్సు యొక్క క్రమబద్ధీకరణ"పై ఒక చిన్న కార్యక్రమాన్ని మరియు మాస్టర్ ప్రసంగాలలోని కొన్ని వాక్యాలను చూపారు. నిర్వాహకులు చేసిన ప్రయత్నాలను పాల్గొన్న అభ్యాసీలు ప్రశంసించారు.

## నూతన కేంద్రం - జమ్మూ వార్తలు



వనమహోత్సవాలలో భాగంగా ఆగష్టు 15న జమ్మూలో కొత్తగా కొన్న భూమిలో మొక్కలు నాటడాన్ని చేపట్టారు. జూలై 2010 నాటికి ప్రహరీ గోడ కట్టడం పూర్తయ్యింది. సుమారు 90 రకాల విభిన్న మొక్కలు అర్జున, బాటిల్ బ్రష్, పైన్, నీమ్, ఆమ్ల, అలెస్టోనియా, పాంచ్పితారా, చైనా రీస్, షీషం సిల్వర్ ఓక్, మొదలైన

మొక్కలను మిషన్ ఆశ్రమ నిర్మాణానికై తీసుకున్న ఎకరం స్థలంలో నాటారు. భరించలేని ఎండ వేడిమి ఉన్నప్పటికి దాదాపు 30 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైనింగ్ హాల్, కిచెన్ మరియు టాయ్‌లెట్‌ల బ్లాక్ల నిర్మాణప్రణాళికను మాస్టర్ అనుమతి కొరకు అందచేయడమైనది.

### దావణగెరే, కర్ణాటక: ఆశ్రమ నిర్మాణం



దావణగెరే సెంటర్ కొద్దిమంది అభ్యాసీలతో ప్రారంభమై ఇప్పుడు వంద మందికి పెరిగింది. ఆదివారం సత్సంగములు అభ్యాసీల ఇండ్లలో జరిగేవి, సంఖ్య పెరుగుతుండడంతో ఒక స్కూల్లో జరపసాగారు. సెంటర్ పెరుగుట ప్రారంభమవ్వగానే ఆశ్రమ ఆవశ్యకత ఆలోచన కలిగి మిషన్‌కు రెండెకరాల స్థలాన్ని కొన్నప్పుడు ఆ ఆలోచన నిజమయ్యింది. ఫిబ్రవరి 2, 2009న భూమి పూజ జరుగగా, ఏప్రిల్ 25, 2010 నాడు సత్సంగం జరిగిన తరువాత ధ్యానమందిరానికి, కిచెన్ బ్లాక్‌కు గుర్తులు వేసి నిర్మాణపనులు మొదలుపెట్టారు. కారిడార్‌తో కలిపి మెడిటేషన్ హాల్ 45×45 అడుగులు కిచెన్, స్టోర్ రూమ్ కం ఆఫీస్ బ్లాక్ 60×60 అడుగుల కొలతలతో ఉన్నాయి.

మెడిటేషన్ హాల్ నిర్మాణం ప్లింత్ లెవల్ వరకూ రాగా, కిచెన్‌పై కప్పు వేయవలసి ఉంది. త్రాగడానికి, తోట పనులకు అదనంగా మరొక బోర్ వేసారు. పచ్చదనానికి అరపై టేకు మొక్కలు, పని వేప చెట్లు, పది హాంజ్ మొక్కలు, మరికొన్ని కొబ్బరి చెట్లు స్థలమంతటా నాటారు. నూతన ఆశ్రమ భవనం ఈ సంవత్సరం అక్టోబర్ కల్లా పూర్తి కాగలదని ఆశిస్తున్నారు.



## పిల్లలకు విలువలు

### హాత్రాస్, మధ్యప్రదేశ్

హాత్రాస్ సెంటర్ ఒక VBSE క్యాంప్‌ను జూన్ 27న నిర్వహించింది. ఇందులో 30 మంది పిల్లలు అమితోత్సాహం, సేవానిరతితో పాల్గొన్నారు. ఈ సదస్సు అయిదు నిమిషాల ప్రార్థనా-ధ్యానంతో ప్రారంభమయ్యింది. సో. అరవింద్ సహజ మార్గం, దాని లక్ష్యం గురించి సంక్షిప్తంగా పరిచయం చేసారు. సో. రిషిరజ్ సింగ్, నిత్య జీవనంలో శారీరిక వ్యాయామం, ఆరోగ్యాల ప్రాధాన్యత గురించి, శ్రద్ధగా వింటూ ముఖ్యాంశాలను వ్రాసుకుంటున్న పిల్లలకు వివరించారు. సో. అమిత్, సో. హరేంద్ర మరి ఇతర వాలంటీర్లు విభిన్న స్కిట్లను, స్పెల్లింగ్ బీ, ఐక్యూ, జనరల్ నాలెడ్జ్ గేమ్స్‌లను కూడా నిర్వహజంచి క్యాంప్‌లో నేర్చుకొనే ప్రక్రియను వినోదభరితం చేశారు. పాల్గొన్న వారికి మెమెంటోల బహూకరణలతో ఈ సమ్మర్ క్యాంప్ ముగిసింది.

### ఇండోర్, మధ్యప్రదేశ్



ఇండోర్ సెంటర్ అయిదు రోజుల VBSE క్యాంపును జూన్ 21-25 తేదీలలో నిర్వహించారు. ఇందులో సుమారు 70 మంది పిల్లలు పాల్గొన్నారు. పిల్లలకు విలువలను అందజేసే ప్రయత్నంలో ఈ కేంద్రంవారు చేసే కార్యక్రమాల వరుసలో ఇది పన్నెండవది. VBSE కార్యక్రమాలతో పాటుగా బంకమన్నుతో బొమ్మలు, అద్దాల మీద పెయింటింగ్, నృత్యం, మంట లేకుండా వంట లాంటి విషయాలను నేర్పారు.

మిషన్ ప్రార్థనతో రోజు కార్యక్రమం మొదలై, ఆ తరువాత అయిదు నిమిషాల మౌనం, ఆ తరువాత యోగా. దాని తరువాత పని నిమిషాల సేపు విలువైన సందేశాత్మక చిత్రం ప్రదర్శించారు. ఆ తరువాత పిల్లలు తమకు కేటాయించిన కార్యకలాపాల్లో రెండు గంటల పాటు నిమగ్నమైపోయారు. పంచుకోవడం, ప్రశంసించడం, సహకరించడం ఇలా అనేక విలువలను వివిధ కార్యకలాపాల ద్వారా నేర్చుకున్నారు.

### పిలిభిట్, యు.పి.

పిలిభిట్ కేంద్రం 10 నుండి 14 సంవత్సరాల వయసు పిల్లలకు జూన్ 11 నుండి 20వ తేదీ వరకు VBSE క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో నలభై మంది పిల్లలు గొప్ప ఉత్సాహంతో పాల్గొన్నారు. క్యాంపు ఉదయం 6.30కు మొదలైంది. చెయ్యవలసిన కార్యకలాపాలను వివిధ సెషన్లుగా విభజించారు. మొదటి సెషన్‌లో భౌతిక వ్యాయామాలు, ప్రార్థన, ధ్యానం, VBSE సిలబస్‌ఓ ఒక విషయం ఉన్నాయి. ఇవి గాక ప్రసంగాలు, వివిధ వక్తల ద్వారా వివిధ రంగాలకు సంబంధించిన ప్రెజంటేషన్లు, అంటే, వార్తాపత్రికలు, ట్రాఫిక్ రూల్స్, పోస్ట్ ఆఫీసు, టైమ్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్, ఆరోగ్యం వగైరా వగైరా. ఓరిగామీ, పెయింటింగ్ క్రాఫ్ట్, వ్యాసరచన, పాటలు పాడటం, రూపకాలు వెయ్యడం వంటి కార్యక్రమాల్ని కూడా నిర్వహించారు. క్యాంప్ ఆఖరి రోజున పాల్గొన్న పిల్లల తల్లిదండ్రులను తమ పిల్లలు ప్రదర్శించే నృత్యం, సంగీతం వంటి కార్యక్రమాలను చూడటానికి ఆహ్వానించారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

# కాంతి కేంద్రం

"జీవితం అనేది విద్యనందించే శాశ్వతమైన వ్యవస్థ.... జీవితంలో దీనికి అంతం అంటూ ఉండదు. ఇది అనాది, అనంతం. ఆ విద్య ఎక్కడ ప్రారంభమయ్యిందో తెలియదు, దీనికి అంతు కూడా ఉండదు. ఎందుకంటే వికాసంలో ఒక స్థాయిని దాటి మరొక స్థాయికి క్రమక్రమంగా పైకి ఎదుగుతూ ఉంటాం. మన పని అలా కొనసాగుతూనే ఉంటుంది."



## నాట్రంపల్లి, తమిళనాడు

నాట్రంపల్లిలో ఉన్న ఆశ్రమాన్ని అక్టోబరు 2004లో శ్రీ ఓం ప్రకాష్‌గారు మిషన్‌కు కానుకగా యిచ్చారు, ఆయన తరువాత అభ్యాసీ, ఆ తరువాత ప్రిఫెక్టు కూడా అయ్యారు. చెన్నై-బెంగుళూరు మధ్య తరచు ప్రయాణించే మాస్టరుగారికి ఇక్కడ ఆగి విశ్రాంతి తీసుకోవటానికి మధ్యలో ఉన్న మంచి మజిలీ. ఈ ఆశ్రమం ప్రశాంత వాతావరణంలో చుట్టూ కొండలతో మధ్యలో ఉన్నది, ఇక్కడికి యెలగిరి కొండలు కేవలం 20 కి.మీ.ల దూరంలో ఉన్నాయి.

ఆశ్రమం ఉన్న ఒక ఎకరం భూమి పొడుగ్గా, సన్నగా ఉంది, దీనిలో కట్టిన ఆశ్రమం కూడా పొడుగ్గా నిర్మించారు. దూరం నుండి చూస్తే యుద్ధనౌకను తలపిస్తుంది. మిషన్‌కు దానం చేసిన ఆశ్రమాల్లో బహుశా కొన్ని ఆశ్రమాలు మాత్రమే ఈ విధంగా నిర్మాణం అయిపోయి, వినియోగించుకోవటానికి సిద్ధంగా ఉన్న ఆశ్రమాల్లో ఇదొకటయ్యుంటుంది. ఈ ఆశ్రమాన్ని యిచ్చిన దాత ఎన్నో వాయిదాల్లో కట్టవలసి వచ్చింది. విస్తరించటానికి అవసరమైన ధనం సమకూరినప్పుడల్లా పెద్దది చేసుకుంటూ వెళ్ళడం జరిగింది. ఇటువంటి ఆశ్రమానికి అవసరమైనంత పెద్ద విస్తీర్ణమే ఉంది దీనికి. దీనిని విరాళంగా యిచ్చినప్పటికే ఇక్కడి ధ్యానమందిరంలో సుమారు 2000 మంది అభ్యాసీలు పట్టేంత చోటు, 500 మందికి బస చేయటానికి వంటగది, భోజనశాల ఏర్పాట్లతో ఉన్న డార్మిటరీలు ఉన్నవి. రెండు చిన్న భవనాలను ఒకటి మాస్టర్ కాటేజీగానూ, మరొకటి గ్రంథాలయం గానూ మార్చేసారు.

ఈ ఆశ్రమం చక్కగా శ్రీ రామచంద్ర మిషన్ కేంద్రాల, ఉప-కేంద్రాల మధ్యలో నెలకొని ఉంది. ఆధ్యాత్మిక సమావేశాలకు ఇది అందరూ కలిసే చోటుగా మారిపోయింది. ఆదివారం సత్సంగాలకు ఇక్కడ చుట్టుప్రక్కల ఉన్న తిరుపత్తూరు, వనియంబాడి, వెల్లుకొట్టై, పాచూరు వమ్టి కేంద్రాల నుండి అభ్యాసీలు పాల్గొంటూ ఉంటారు. ఇవిగాక నెలకొకసారి జరిగే రోజంతా జరిగే కార్యక్రమాల్లో హోసరు, కృష్ణగిరి, బర్గూరు, కావేరిపట్నం, కుప్పం, పనన్దూరు, జగదేవి, వి.కోటె, ఆరణి, వెల్లూరు నుండి మొత్తంగా సుమారు 200 మంది అభ్యాసీలు పాల్గొంటారు.

ఆగష్టు, 2005లో కేరళ జోన్ ప్రిసెప్టర్ల సదస్సు, డిసెంబర్ 2006లో ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ జరుపటానికి కూడా మాస్టరు ఈ ఆశ్రమాన్నే ఎన్నుకున్నారు.

గత రెండు సంవత్సరాలలో ఆశ్రమానికి ఇరుప్రక్కల ఉన్న 1.75 ఎకరాలు ఒక ప్రక్కన, 0.95 ఎకరాలు మరో ప్రక్కన భూమిని కొనుగోలు చేసారు. పెద్దగా ఉన్న భూమిలో కూరగాయలు, పండ్లూ, పూవులు వచ్చే చెట్లు వేసారు. ఇది అభ్యాసీలు తమ సేవలను అందించటానికి వీలు కల్పించే విధంగా ఉండి, తద్వారా ఐక్యత పెంపొందిస్తోంది. ఒక పెద్ద బొప్పాయి తోట కూడా కొంత ఆదాయాన్ని తెచ్చి పెట్టే విధంగా పెంచారు. మాస్టరుగారి ప్రశంసలను కూడా అందుకుంది. దేశంలోనే అతి రుచికరమైన బొప్పాయని మెచ్చుకున్నారు!

నాట్రంపల్లి ఆశ్రమం తపించే హృదయాలకు ఒక ఆధ్యాత్మిక వనంగా ఉండి సేవలనందిస్తోంది. అంతేగాక వారిని పోషణకు వికాసానికి దోహదపడే విధంగా రాబోయే సంవత్సరాలలో సేవలను కొనసాగిస్తుంది కూడా.







To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.